2669

సమాలోచన



జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక

సంపాదకుడు: విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి.

సంపుటము 11 | రాజమహేంద్రవరము 1-5-1988 (16-4-1988) | సంచిక 12, 13

— ఈ సంచికలో —

రాబోవు సంచికలో :– చిలకమర్తివారి ప్రహసనాలు. కవితాకళానిధి కరుణశ్రీకి సన్మానం. సింహావలోకనోత్సవహేల–అదిదము సూరకవి. అభ్యుదయంలో శ్రీ కాట్రగడ్డ, శతావధాని శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారి లేఖ–వార్ధకము మొదలగునవి ఉంటాయి.

1, 16 తేదీలలో ప్రచురింపబడును.

చందా : సంవత్సరమునకు రు. 12-00.
అర్ధసంవత్సరమునకు రు. 6-50.

విడిప్రతి 60 పై.

★ సమాలోచన ★

* జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక *

సంపాదకుడు : విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి
Retired Telugu Lecturer, V. T. J. College, Rajahmundry.

ఎఱ్ఱన సూక్తి వైచిత్రి - ఒక ఆలోచన

— రేమెళ్ల వేంకట రామకృష్ణశాస్త్రి

‘పరిషదింతు ప్రబంధ పరమేశ్వరుని చేత సూక్తి వైచిత్రి నొక్కొక్కమాటు’ అను ఈ పద్య సందర్భము శ్రీనాథకృతి కాశీఖండము లోనిది. పెక్కువిధములగు తన రచనా సామర్థ్యమును వేమారెడ్డి కోట పల్కించినాడు. నన్నయాది కవుల నుండి తానేర్చిన కవితారీతులను ఇందు చెప్పుట జరిగినది. ఉద్దండరీతి, ఉభయ వాక్ప్రౌఢిమ, రసాభ్యుచిత బంధము, సూక్తివైచిత్రి - అను రీతులలో శ్రీనాథుని కవిత యుండుననియు తాత్పర్యము. ఈపద్యసందర్భముబట్టి ఈ రీతులన్నియు కాశీఖండమునకు పూర్వము రచించిన గ్రంథములందే కానబడుచున్నవని చెప్పవగును. తర్వాతి కృతులందును కన్పట్టుటలో విప్రతిపత్తియును లేదు. ఇందు సూక్తివైచిత్రి ప్రబంధ పరమేశ్వరుని వలన శ్రీనాథునకు పట్టుపడినది. ఎఱ్ఱన కవితలోని సూక్తి వైచిత్రిఎట్టిదో తెలియుట ఈ వ్యాసమునకు ప్రస్తుతాంశము.

ముందుగ సూక్తి వైచిత్రి యనగానేమో విచారింతము. ‘సూక్తి’ యను పదము ‘మంచిమాట’ యను అర్థమున లోకమున వ్యవహృతమై యున్నది. సూక్తము అను మాట ప్రాచీనకాలము నుండియు శ్రీసూక్తము, మన్యుసూక్తము - మున్నగు వాని యందు వ్యవహృతము. రెండింటికిని అర్థము సమానమే. ఇదే సూక్తి శబ్దమును నన్నయ ‘నానారుచిరార్థ సూక్తినిధి’ - అను విశేషణములో కూడ వాడినాడు. అనేక విధములుగ ప్రకాశించు అర్థము గల సూక్త (శబ్దము)లకు నిధి - నన్నయభట్టు - అనగా విద్యాతద్వతాం అభేద వివక్షయా - అతని కవిత్వము - అని అర్థము. మాటకు మంచిచెడులుండవు. అది బోధించెడి అర్థమునందలి మంచి చెడులు శబ్దము నందారోపించి మనము వ్యవహరించు చున్నాము. కావున ‘సూక్తి’ అనగా మంచి యర్థమును బోధించు శబ్దము అని అర్థము. మంచి యనగా నేమి? ఏది (మానవులకు) లోకమునకు శాశ్వత ప్రయోజనమును కల్గించునో అదియే మంచి. అట్టి మంచిని బోధించు శబ్దమే సూక్తి. వానియొక్క వైచిత్రియే సూక్తివైచిత్రి. ఆశ్చర్యకరమును లేదా చమత్కారమును దెల్పువిధముగా సూక్తులను చెప్పుటయే సూక్తివైచిత్రీ విధానమగు కవిత్వమని చెప్పవచ్చును. యథార్థముగా సూక్తులను చెప్పుట అది పురాణశైలి. ‘చమత్కృతి రలంకారః’ అని నట్లుగా చమత్కార యుక్త మయినది శీఘ్రముగ పఠితల హృదయముల నాకర్షించును. అదియే కావ్యపరమప్రయోజనము. మమ్మటుడు అను సంస్కృతాలంకారికుడు తన కావ్యప్రకాశికలో - ‘కావ్యం యశసే అర్థకృతే వ్యవహారవిదే శివేతర క్షతయే, సద్యః పర నిర్వృతయే కాంతా సమ్మితతయోపదేశయుజే’ అని కావ్యప్రయోజనములను చెప్పినాడు. కావ్యము కాంతా సమ్మితముగా నుపదేశించును. దానికి ప్రయోజనముగా చెప్పబడినది. ‘ఎంతవారలైనా కాంతదాసులే’ అన్నట్లుగా, ప్రియురాలి మాటలవలె కావ్యము అందరిహృదయముల నాకర్షింపవలెను. ఆ ప్రియురాలు కూడా చక్కగ నలంకరించుకొనినచో మరికొంత శోభ. ‘నకాంత మపి నిర్భూషం విభాతి వనితా ముఖం ... ...’ అని ధ్వన్యాలోకకారుడు అని నట్లుగా అలంకార శోభితమైన కావ్యము శీఘ్రముగ సహృదయ హృదయంగమ మగును. కావ్యమున కలంకారము చమత్కారము, అట్టి చమత్కారయుతమైన ఉక్తియే సూక్తివైచిత్రి.

వాఙ్మయ క్రమ పరిణామమును పరిశీలించినచో మానవుని మానసిక క్రమ పరిణతి మన కవగత మగును. వేదములు-పురాణములు కావ్యములు వీని గమ్యమొక్కటియేయైనను మార్గములు వేరు. ప్రభుసమ్మితములగు వేదములు చెప్పినట్లు చేయుటయే గాని తిరిగి ప్రశ్నించు అధికారము లేదు. ప్రశ్నించెడివారు బయలుదేరిన పిమ్మట వారికి నచ్చ చెప్పవలసిన సుహృత్సమ్మితములగు పురాణములు ఆవిర్భవించినవి. కాని వారిచే ఆచరింప చేయవలసిన ఆకర్షణము కల్గినవాడు కాంతాసమ్మితములగు కావ్యములు పుట్టినవి. ఇవి ఆనంద మాధుర్యముతో హితోపదేశము మానవులచే సేవింపచేయునట్టి వెన్నెల. కావుననే నన్నయగారి సూక్తి నిధిని ఎఱ్ఱనగారు సూక్తి వైచిత్రిగా మలచవలసి వచ్చెను.

ఎఱ్ఱన కవితను పరిశీలించుటకు ముందు అతని వ్యక్తిత్వము నించుక తడవవలెను. ఆంధ్రవాఙ్మయమున మునిత్రయముగా కొనియాడబడెడి కవిత్రయములో చివరివాడు ఎఱ్ఱన. ఇతడు సత్త్వగుణ ప్రధానుడు. నన్నయ తిక్కనలరెండుల మిక్కిలి గౌరవాదరములు కల్గినవాడు. నానాశాస్త్ర పరిజ్ఞానము కల్గియు వినయశోభితుడు. శంకరేశ్వర స్వామి భక్తుడును. అందుచే 'శంభుదాసుడు' అని వ్యవహరింపబడి యుండెను. రామాయణము, హరివంశము, అరణ్యపర్వశేషము (భారతము), నృసింహపురాణము — అనునవి ఇతని కృతులు. రామాయణము అనుపలబ్ధము. ఇతరము లుపలబ్ధములు. వీని నాధారముగా గొని యెఱ్ఱన సూక్తివైచిత్రి యెట్టిదో పరిశీలింపవలసి యున్నది.

[illegible] నన్నయ ప్రారంభించిన తీరు ముందుగ గమనింపవలసియున్నది.

'ఉన్నతగోత్రసంభవము
నూర్జితసత్త్వము భద్రజాతి సం
పన్నము సూద్ధతాన్య పరి
భావిమదోత్కటము న్నరేంద్ర పూ
జోన్నయ శోభితంబు నయి
యొప్పెడు నన్నయ భట్ట కుంజరం
బెన్న నిరంకుశోక్తి గతి
నెందును గ్రాలుట ప్రస్తుతించెదన్.'

నన్నయ ఋషి. సత్త్వగుణ ప్రధానుడు. సంయమి. ఇతనిని 'ఉద్ధతాన్యపరిభావి, నిరంకుశోక్తి గల' కుంజరముతో పోల్చుట సామ్యదృష్టికి వింతగ దోచును. కాని ఇందలి చమత్కృతియంతయు మాటలలోనే యున్నది. అది నాటి తెలుగుజాతి. తెలుగు భాషల పరిస్థితి దృష్టియందిడు కొనినగాని స్ఫురింపదు. నన్నయ నాటికి తెలుగు వారికి సొంత భాషలో చెప్పెడి ధర్మశాస్త్రము గాని, నీతిశాస్త్రముగాని లేదు. తెలుగు కవితలను తెనుగును చిన్నచూపు చూచెడివారు. సంస్కృతము సుసంపన్నమనెడి గర్వము వారి కుండెడిది. తెలుగట్టిది కాదని వారి భావన. భారతాంధ్రీకరణము ద్వారా అట్టివారి గర్వమణగించిన వాడు నన్నయ. కావుననే 'ఉద్ధతాన్యపరిభావి' అని పేర్కొనబడినాడు.

వేదమునకు ఎంతటి ప్రామాణ్యము కలదో భారతమునకు నంతటి ప్రామాణ్యమున్నది. కావుననే దానికి పంచమవేద మను పేరు ప్రసిద్ధి కల్గినది. నన్నయ భారతమునకు గూడ అట్టి ప్రామాణ్యము కలదని సూచించునదే — 'నిరంకుశోక్తి గతి' అను పదము. వేదము ప్రభుసమ్మితము. రాజాజ్ఞకు తిరుగులేదు. అట్లే ఇతని వచనముగూడ అట్టిదే అని చెప్పుటకే ఈ మాట వాడబడినది. [illegible] నన్నయ భారతార్థము ప్రామాణ్యము; భావన నన్నయ భారతశబ్దములు (ప్రయోగములు) ప్రమాణములు.

అరణ్యముగ నున్న వాఙ్మయమునకు ఒక బాటను కల్పించి, జనసంచారయోగ్యము గ చేసినట్టి ధీరుడు, ఊర్జిత సత్త్వుడు కావుననే కుంజరముతో పోల్చబడినాడు. బలము కలది ఏనుగు. ఓర్పుగలవాడు (సత్త్వగుణము) నన్నయ—ఆశ్చర్యమును గొల్పునట్టి ఈ విశేషము లుండుటయే ఎఱ్ఱన సూక్తి వైచిత్రి లక్షణము. ఇది అర్థాన్ని పురస్కరించుకొని వచ్చిన వైచిత్రి.

ఇందలి శబ్దముల నడక గజగమనమును బోలి తొట్రుపడక గంభీరముగా నుండుట, కుంజరమును ఉత్పలమాలతో నలంకరించుట శబ్దచమత్కృతిగా స్వీకరింప దగినది. నన్నయ కుంజరమునకు నమస్కరిస్తున్నాడు. కాబట్టి పూజకు ఉత్పలమాల నుపయోగించుట ఔచిత్య రుచిరంగా ఉన్నది.

ఇట్లే నృసింహపురాణవతారికలో తన వినయమును చాటిన సందర్భము గూడ ఎఱ్ఱన సూక్తి వైచిత్రికి ఉదాహరణీయము.

మించిన వేడ్క వినుత
మిక్కుటమై మధువృష్టి గ్రమ్మరా
యించెలు గూయఁ గ్రొంచెములు
జావలఁ గూయఁగఁ దంగిఁ ద్రా
ఘించిరి శబ్దసారులు నీ
వాకపులాద్యులు కావ్యకయ్య గీ
తించిన కీర్తి సంగ సుఖరీతుల వీనుల
గాంచ జేసితిన్.

ఇట అద్య మహాకవులు నన్నయతిక్కనార్యులు. వారు రాజహంసలు. తాను క్రౌంచపక్షియట. వారి వాక్కు వీనుల మధువృష్టి. రాజహంసలవలె (హంసయుటకు) క్రౌంచపక్షి కూడ కూయు దాద

గిన భంగి_ కేవల కీర్తి కాంక్షతో మహాకవులవలె రచనచేయ కాంక్ష చేసినాడు ఎట్టిన. ఇట ఇంచుక విశేషించి ఈ అర్థమును మననము చేసినచో ఒక విశేషము గోచరించును. సంగీతజ్ఞానమున్న వానికి సంగీత మింపుగా నుండును. సాహిత్యజ్ఞానమున్న వానికి అందలి అందచందములు తెలిసి హృదయానందకరముగ నుండును. అదిలేని వారికి సామాన్యముగ శ్రావ్యతను బట్టి ఇంపుగ అనిపించునే గాని అంతరమగు సత్యమును ఆనందము కలుగదు. ఇట మహాకవుల వాక్కు_ లతని వీనులకు మధువృష్టి అయినది. అనగా వారివాక్కు_ నందలి అర్థము, చమత్కారము మున్నగు విశేష పరిజ్ఞానము కల్గినదన్నమాట. లేకున్న 'మధువృష్టి' _ అంటి మాట నుపయోగింపడు. అనగా మహాకవుల కావ్యార్థ మర్మములెరింగి, వారివలెను కావ్యనిర్మాణమునకు కాంక్ష చేసిన వాడేగాని, అజ్ఞతతో ననుకరింప యత్నించిన వాడు కాడని అంతరార్థము. ఇది అర్థవైచిత్రి.

కావ్యశయ్య, కీర్తిసంగ సుఖలీల_ అనుటలో శబ్దవైచిత్రి కూడ కలదు. 'శయ్య' అనుదానికి కావ్యసంకేతము, లోకసంకేతముగూడ గ్రహింపవచ్చును. కీర్తి-స్త్రీలింగ శబ్దమగుటచే తత్సంగ సుఖలీలను కాంక్ష చేయుటయు తగినది. 'లీల' అను పదముచే ఆ సుఖము క్షణికమైనదని సూచింప బడినది. ఇట్టి చమత్కారములు విశేష తర్కాలోకనచే ఇంకను తోచవచ్చును.

రామాయణము లోనిదిగా నుదాహరింపబడిన రామరావణ యుద్ధ వర్ణన ఘట్టములోని ఈ పద్యమును పరికింపుడు_

'ముసలక రామరావణులు
మార్కొ_నియుద్ధము సేయుచుండగా
నిశిత శరంబు లొండొకటి
నేర్పునం ద్రుంచుచు నుగ్రకీర్తిపై
దశశిరు మస్తక ప్రతతి
చాకినం జిత్ర మదుల్లు మూపుపై
నసిరిక ప్రోవి మీదం ది
గూచినం గాయలు దుల్లు నాకృతిన్'

రామరావణుల యుద్ధములో రాముని వాడిబాణములచే రావణుని తలలు రాలి పడుచున్నవట. ఆదృశ్యము _ ఉసిరిచెట్టుపై పిడుగు పడినపుడు ఉసిరికాయలు రాలిపడినట్లుగా నున్నదట. ఇట ఉపమానముచే అర్థము మరికొంత స్పష్టపడినది. రాముని బాణావళి అశనిపాతము వంటి దనియు, రావణుని తలలు ఉసిరికల వంటి వనియు చెప్పుటచే రామబాణముల యొక్క_ తైక్ష్ణ్యము స్పష్టపడినది. ఇది సామాన్య జిజ్ఞాసచే తెలియును. ఇంకను తరచి చూచినచో _ పిడుగుపాటుకు ఉసిరిచెట్టు ధ్వంసము గాదా! ఉసిరికలే రాలు టేమి? అని ప్రశ్న కల్గును. అనగా ఇట కవి అంతర్యమిది ఉసిరికలు ఇతరములైన కాయలకంటె వృంతపటుత్వము కల్గియుండి సామాన్యమగు గాలి తాకిడికి రాలవు. అట్టివి పిడుగుపాటువంటి తాకిడికి రాలి పడును. అట్లే రావణుని తలలు సామాన్యమగు బాణావళికి తెగిపడునవి కావు. రామబాణము అశనిపాతము వంటి దగుటచే అవి తెగిపడినవి. అశనిపాతముచే ఉసిరికలు పడవేగాని, వృక్షము ధ్వంసము కాలేదు. రామబాణావళిచే నప్పటికి తలలు తెగిపడవేగాని, రావణుడు మరణించలేదు. ఇట్టి విశేషార్థమిందు కలదని భావింపదగును.

హరివంశములో బాలకృష్ణుని వర్ణించిన సందర్భమున ఈతని చమత్కృతి నైపుణ్యము తెలియదగినది.

'సురలు దరువంగ సుధా శీ
కరములు పెంపుతొలంకనట్టి కల్యాణాం
ధురసాకృతమునను గాదవున్
దరుణీ నిర్మథనలగ్న దధిబిందువులన్'

పెరుగు చిలుకుచున్న యశోద చేతులు కడ్డముగ పోయిన సందర్భమున పెరుగు కృష్ణునిమంటి నిండ పడినది. అప్పుడు ఆతడు క్షీరసాగర మథనమున (శేషశాయి యగు శ్రీమహావిష్ణువుపై) చిందిన అమృత బిందువులతో నున్న శ్రీమహావిష్ణువువలె నున్నాడు. కృష్ణుడు విష్ణువు అవతారమే అగుటయు; ఇట కృష్ణుని విష్ణువుతో పోల్చి చెప్పుటయు చక్క_గా నున్నది. సమానమైన ఉపమానము నెన్నుకొనుటలో ఈతనికున్న నైపుణ్యమిందు తెలియుచున్నది. అంతటి మహోన్నత ఘట్టమును ఇంతటి చిన్న విషయముతో పోల్చుట ద్వారా భగవంతుని దృష్టిలో రెంటికిని భేదము లేదని సూచించుట కవి హృదయము. ఇదియే ఉక్తివైచిత్రి.

ఇట్లే గ్రీష్మర్తు వర్ణన ఘట్టమున ఈతని సూక్తివైచిత్రి ప్రశంసింప దగినది. అందులో ఒక ఉదాహరణమును పరికింపుడు_

'హరి యంభోనిధి సొచ్చె శంభుడు సుధా
రాజేంద్ర మౌంద్రాంక వా
గ్వరుడుద్యన్మకరంద దుర్దిన సుమ
గ్రంథైన యుత్ఫుల్లతం
కరుహాంబున్ భజియించె దీని మును
గల్గంగాంచిరే కాకలో
ద్వరి నింకెల సహించు గ్రీష్మమనగా
వర్ణింతు దామోదరుల్'

శ్రీమహావిష్ణుడు క్షీరసాగరమున శేషశాయిగ నుండుననియు; ఈశ్వరుడు హిమవత్పర్వతముపై తపస్సుచేసికొనుచు నుండుననియు; బ్రహ్మపంకజాసనుడు; వనజభవుడైన వాడనియు _ ఈ మూడు విషయములు పురాణప్రసిద్ధములు. ఇట్లుండుటకు కారణమును కవి ఈ సూక్తివైచిత్రిచే కల్పించినాడు. గ్రీష్మ

మున ఎండ వేడిమిని సహించలేమని ముందుగనే వారు కలగాంచి ఆయాస్థానములను ఆశ్రయించిరట. ఇందు శ్రోత్రగాహ్యమైనవేమియు లేకపోయినను; వారి నివాసములను గ్రీష్మ ఋతువునకు కార్యకారణ భావమును కల్పించుటలోనే చమత్కార మంతయు ఉన్నది. ఇంతే కాక ఎక్కడైనను ధ్వాంతము అపదను దృష్టిలోనుంచుకొని ముందుగానే తేజమును మార్గము నవలంబించవలెనని ఉపదేశమున్నది దానికి త్రిమూర్తుల వ్యవహారము దృష్టాంతముగ చూపబడినది. ఇదియే పెద్దలలోని సూక్తి వైచిత్రి.

కాళియ మర్దన ఘట్టమున.

'ద్వైత భ్రాంతి నివృత్తిఁ బొందఁగ నభే
ద బ్రహ్మబోధంబు సం
ఘాతంబైన నశేష బంధనము లం
తోఁద్రోచు సిద్ధాత్మున
ట్లా తండా స్మయి నాత్మతత్త్వవిదుఁడై
యుప్పొంగ చుట్టల్విని
ర్ధూతిం బొందఁగ నల్గి విట్టు వెస నేపెం
దో యాఘు మధ్యంబునన్'

ఇట కాళియ మర్దనము చేయుచున్న శ్రీకృష్ణ వర్ణనము ప్రస్తుతము. కాని దీనిని మిషగా చేసికొని ఎట్టి ఆత్మతత్త్వవిదుని వృత్తాంతము నిట ఉపమానము చేయుట అతని వ్యక్తిత్వ పరిణతికి నిదర్శనము. సూక్తిని ఉపదేశింప సమయము వచ్చినచో కవి ఎవరు చూడుడు. అవకాశము చూచుకొని అట్టి సన్నివేశము రాగానే అలంకార సాధనముతో దానిని పాఠకుని హృదయములోనికి చొప్పించును. విషయలోలుడు పాఠకుడు కథతోపాటు సూక్తిని గూడ భావములో జీర్ణించుకొనును కథ కాలగమనములో కరిగిపోవును. దానితో ప్రవేశించిన కవి ఉపదేశాత్మకమయిన సూక్తి హృదయములో నిలిచిపోవును.

అది అతని హృదయ పరిణతికి ఉపకరించును. ఇట్టి ఉపకారము చేయు ఈ సూక్తిని యథాతథముగ గ్రహించుట కిచ్చగించము. దీనికి కావ్యరసముయొక్క జోడింపు కావలెను. కావుననే అలంకార చమత్కారముతో మేళవించి ఇట్టి సూక్తుల నెన్నిటినో కవులు మనహృదయములకెక్కింతురు.

సిద్ధాత్ముడు అనగా ఆత్మతత్త్వము నెరింగినవాడు. అట్టివానికి 1. జీవుడు వేరు, పరమాత్మ వేరను భ్రాంతి పోవును. అట్లే తాను వేరు. లోకము వేరు. అను భావము పోయినది. 2 అట్టి జగత్తు తనయు బ్రహ్మరూపమే. ప్రాణులందరును బ్రహ్మస్వరూపులే. కావున వారిలో ఎట్టి భేదమును లేదను భావము కల్గును 3. అది కల్గుటతోడనే నావాడు, నాది ఇతరుడు, ఇతరునిది అను భేదభావము నుంచి మమకార బంధములన్నియు నశించును. అట్టి ఆత్మజ్ఞానివలె శ్రీకృష్ణుడు కాళియ మర్దనమును కావించెను. ఇట కృష్ణుడు తాను వేరు వ్రజ ప్రజలు వేరు. అను ద్వైత భావము తొలగినవాడై, అందరి యందలి పరమాత్మ యొక్కడే యను జ్ఞానము కలవాడై, తన ప్రాణములకై, తన వారికైగల మమకార బంధము అను నీడి కాళియు మర్దనము కావించినాడు. ఇట ఉపమేయము కంటె ఉపమానము పోషణ సామగ్రి హెచ్చుగ నుండుటను బట్టి కవికి ద్వైత బోధ చేయుట యందే తాత్పర్యము కలదని స్పష్టమగుచున్నది. ఇది పెద్దనసూక్తి వైచిత్రికి మకుటాయమానమగు ఉదాహరణము అని నాతలంపు.

—0—

ఒకరి అముద్రిత ప్రబంధం

గౌరీవిలాసం

—శ్రీ కపిలవాయి లింగమూర్తి

ఇది ఆశ్వాసాంతగద్యం చిక్కని ప్రౌఢ ప్రబంధము. దీని కర్త వేముల లక్ష్మీనరసింహాచార్యగారి పుత్రుడు రామభట్టు. ఇతడు గణపురం నివాసి, వీరికి చింతక్రిందివారని మరో యింటిపేరు కూడ ఉంది.

తే. 1-1-1983 నాటి ఇదే పత్రికలో నేను అలమేలు మంగా పరిణయం అనే ఒక కావ్యాన్ని గురించి పరిచయం చేసినాను. ఇది దాని అనంతరం దాన్ని పురస్కరించుకొని పుట్టింది. దీనిలోని కథా సంగ్రహం ఈవిధంగా ఉంది.

ప్రథమాశ్వాసం –

పర్వతనారదు లొకపుడు సత్యలోకం నుండి దేశాటనానికి బయలుదేరి అన్ని లోకాలు చూచి చివరకు శివుని దర్శించటానికి అలకాపట్టణం యొక్క సౌందర్యాన్ని చూస్తూ కైలాసం చేరి అక్కడ భద్రవటం క్రిందఉన్న శివుని దర్శించి నుతించినారు.

ద్వితీయాశ్వాసః–

అపుడు శివుడువారికి ఉచితాసనాలు చూపించి ప్రవరుడు సిద్ధుని అడిగినట్లు నారదా! నీవేయే ప్రదేశాలు తిరిగినావు. ఇపుడెక్కడినుండి వస్తున్నావు?అని అడిగినాడు. అది విని అతడు భూలోకంపేరు చెప్పి అక్కడ ఉండే కంచి, శ్రీరంగం, మొదలైన నూటెనిమిది తిరుపతులను క్షేత్రాని వానిలో అంజనగిరినిగూడ చెప్పి అలమేలుమంగా పరిణయంలో శివుడు

...రదునికి శ్రీమహావిష్ణువు అంజనగిరి వెళ్ళి ...ని చెప్పియుండెను కనుక వెంకటేశ్వ...డిప్పుడు వైకుంఠాన్ని విడిచి అక్కడనే ...న్నాడని చెప్పినాడు.

అదివిని శివుడు విష్ణువక్కడనే ఉండ...టానికి కారణం ఏమని అడిగినాడు. ...ందు కతడు భూలోకంలో మానావతీ...రాన్ని తూమురామ భూపాలుడు ఏలు...న్న కాలంలో అక్కడ అతని కాల...సంకల్పించినాడు. అని అతనిదాన ధర్మా...న్ని వర్ణించి ఇపు డతని తమ్ముడు రామ...చంద్రారెడ్డిగారు పాలిస్తున్నాడని మానా...వతీపుర వైభవాన్ని వివరించి అనంతరం ...లా అన్నాడు.

ఆయన ఒకనాడు కొలువుతీరి మంత్రి పురోహితులతో మాయన్నగారు విష్ణ్వా...లయం కట్టించినాడు శివకేశవులకు భేదం లేదు కనుక నేను శివాలయం నిర్మించవలె ననుకుంటున్నాను; అని చెప్పినాడు. అది విని వారతని సంకల్పాన్ని పొగడినారు. అప్పుడప్పుడే పట్టపేనుగు నెక్కి బయలుదేరి పరివారం వెంటరాగా తమకోటకు ఉత్తర ద్వార సమీపంలో ఒకస్థలాన్ని ఆలయం కొరకు నిర్ణయించి శిల్పులను రావించి అక్కడ ఆలయం నిర్మింపించినాడు. కాని యింకా అందులో ప్రతిష్ఠ జరుగలేదు. అన్నాడు.

అదివిని శివుడుఎందుకో! అని ప్రశ్నించినాడు. నారదుడు రామచంద్ర భూపాలుడు 'మాయన్నగారు వేంకటేశ్వరుడు కనిపించిన తరువాత అంజనగిరి దగ్గర గుడి కట్టించినాడు కదా! అలాగే నేను కూడ శివుడు ప్రత్యక్షమైన తర్వాతనే ఇందులో శివప్రతిష్ఠ చేస్తానని నిశ్చయించుకున్నాను అని చెప్పినాడు. అదివిని శివునికి అతనికి ప్రత్యక్షం కావలెననే బుద్ధి పుట్టింది.

ఆ తరువాత సాయంకాలమయింది. ఆనందతాండవం చేసి అలసి విశ్రాంతి కొరకు గౌరీమందిరానికి వెళ్ళినాడు. అక్కడ ఆమె అతనికి ఉపచారాలు చేస్తూ నేను నీవు పులితోలు ధరించి, విభూదిపూసికొంటే విరాగివనుకొన్నాను కాని తలపై మరొకరిని చేర్చుకున్నావెందుకు? చేర్చుకుంటివిగాక ఎవరి కొఱకో పరుగెత్తేదానిని అలా నెత్తి నెక్కించుకుంటావా! అని సల్లాపాలలో నిష్ఠుర మాడింది. అంతశివుడు అదొకసాకుగా తీసికొని అంతఃపురంలో అంతర్ధానమై అంజనగిరికి వచ్చినాడు. అర్ధరాత్రి వచ్చినశివుని చూచి వెంకటేశ్వరుడు 'ఇదేమిటి ఇంత రాత్రివేళ వచ్చినావు. భార్యపై అలిగి రాలేదుకదా!' అన శివుడు ఆదేమీకాదు. తూము రామభూపాలుడు శివాలయం కట్టించినాడని విని చూడటానికి వచ్చినాను. అన్నాడు. అదివిని విష్ణువు అతని తమ్ముడు రామచంద్రుడు నీకుగూడా మానావతీపురంలో కట్టించినాడు నీ వందులో నిలువుమని చెప్పినాడు. విష్ణువు మాటలు విని శివుడు మానావతీపురానికి వచ్చి గ్రామం ముందుగల చెరువును చూచి ఆశ్చర్యపడి, పురప్రవేశం చేసి తనకు కట్టించిన గుడిని చూచి మనసులో మెచ్చుకుని పిమ్మట వెళ్ళి రామచంద్రునికి కలలో కనిపించి అనంతరం వచ్చిగుడిలో నిలిచినాడు.

తృతీయాశ్వాసః -

శివుడు అంతర్ధానంకాగానే అక్కడ గౌరి సఖులను పిలుచుకొని చూచివారా శివుడు నన్ను విరహంలో ముంచి ఎక్కడికో వెళ్ళినాడు అని చెప్పింది. అది విని వారు మీనడుమ ఏంజరిగిందని అడిగినారు. ఆమె తానన్నమాటలు దాచకుండా చెప్పి 'ఆయనను విడిచి నేనిక్కడ ఒంటరిగా నిలువలేను. పదండి అతడెక్కడికి వెళ్ళినాడో వెదకుదాము' అన్నది

అంతవారు కైలాసనగం దిగి అడవులలోపడి శ్రీకృష్ణుని గోపికలు వెదకినట్లు చెట్టు చెట్టునూ అడుగడుగూ వెదకినారు. పిమ్మట గ్రీష్మం మొదలు ఋతువులన్ని ఒకదానిపై ఒకటిగా తిరిగిపోయి వసంతం నిలిచింది. అప్పుడుగౌరి అడవులూ కోటలూఅన్నీ దాటుతూ మానావతీపురం దగ్గరకువచ్చి అక్కడ ఉండే శృంగార వనంలో విహరించి, పిమ్మట అక్కడి చెరువును చూచి దాని సౌందర్యానికి అచ్చెరపడి, చెలులతో జలకేళి సలిపింది. వారు అలంకరించుకున్న పిమ్మట సంధ్యా కాలమై చీకటిపడసాగింది. అప్పుడుగౌరి మన్మథపూజ చేయదలచి ఒక చిగురు మామిడి క్రింద పువ్వాడి తిన్నెపై అతని నిలిపి పూజించింది. అదిచూచి చెలులు వాడు నీ పతిచేత మృతిచెందినాడు కనుక భూతమై నిన్ను బాధిస్తాడు కాని కరుణిస్తాడా! అన్నారు.

ఆ తరువాత వా రన్నంతపనీ జరిగింది. చిలుకలు, కోకిలలు కూయటం మొదలు పెట్టగా పార్వతి పదండి ఇక్కడినుండి వెళ్ళుదా మని చెలులను తొందరపెట్టింది.

చతుర్థాశ్వాసం:-

వారక్కడినుండి కదలి శివుని మళ్ళీ వెదకసాగినారు చీకటిపడింది. చంద్రుడు పొడిచినాడు గిరిజ వెన్నెల కాకకు, మలయానిలానికి తట్టుకోలేక వాడి [illegible] పోయింది. చెలులు చిగురాకులశయ్య రచించి ఆమెను ఏలాగో పరుండబెట్టి శిశిరోపచారాలు చేసినారు. ఎట్టకేల కామెకు కాస్త కునుకు పట్టింది.

అక్కడ రామచంద్రుడు కట్టించిన ఆలయంలోనిలిచిన శివునికి మెలకువవచ్చి అనవసరంగా పార్వతిని ఎందుకు విడిచి

వచ్చినావా అని విరహంతో దిగులుపడ నారంభించినాడు. అప్పుడతనికి - దివ్య దృష్టిలో గౌరి మానాకశీపుర సమీపం లోని తోటలోనికి వచ్చింది తనను వెదుకుతూ అని తెలిసింది.

రామచంద్రుడు ఒక చిలుకను పెంచినాడు. దాన్ని ఎంతో గారాబం చేసేవాడు. పడుకునే అప్పుడుకూడా దాని పంజరం అతని మంచంప్రక్కనే ఉండేది. అది ఎప్పుడూ తన మధురకంఠంతో అతనికి చెవులపండువు చేస్తుండేదికాని ఆనాడు విచిత్రంగా తెల్లవారుజామున పంజరం మూత తెరుచుకునిపోయి అది పట్టణం చూడా మని విలాసంగా ఎగిరిపోయి ఒక పర్యాయం గ్రామం వెలుపలితోటను, చెరువును చూచి, పురప్రవేశం చేసి రామచంద్రుడు కట్టించిన శివాలయం చూచి దాని అందాని కచ్చెరపడి వచ్చి దానిపై వాలింది. అప్పుడుదానికి అందులో వున్న వుడు కనిపించినాడు. అది అతనికి మ్రొక్కి నమస్కరించి మీరు పార్వతిని విడిచి, ఒంటరిగా వచ్చినారేమనిఅడిగింది. అప్పుడతడు తాను రామ భూపుడు కట్టించిన ఆలయాన్ని చూడటానికివచ్చినా నని, ఇక్కడికి రాగానే వెంకటేశ్వరుడు తన కక్కడే నిలువుమన్నాడని, అందుకే ఇక్కడికి వచ్చి ఈగుడిలో నిలిచినాను. పార్వతిని విడిచినందుకు విరహంలోపడి నాను. అని క్లుప్తంగా తన కథను వివరించినాడు. /

పంచమాశ్వాసం:-

శివుడు చిలుకతో గౌరి వృత్తాంతం చెబుతూ ఉండగా మన్మథు డతనిపై బాణాలు వేయసాగినాడు. అంత అతడు దాన్ని చూచి ఓ చిలుకా! నా మనోవ్యథను తప్ప ఇతరులు తెలిసికోలేరు' గౌరి నిప్పుడు వచ్చి ఈ పురం వెలుపల తోటలో ఉంది. ఆమెను తొనివచ్చి నాతో కలుపు. నీకు కావలసిన కోరిక లిస్తాను అని అన్నాడు.

అప్పుడు తెల్లవారింది. సూర్యోదయం అవుతూఉండగా రామచంద్రుడు మేలుకొన్నాడు. ప్రక్కన పంజరంలో చిలుక లేదు అయినా అతనికి దానిపై దృష్టి లేదు. తెల్లవారుజాము తనకు శివుడు కలలో కనిపించినాడు కాబట్టి తొందరగా దినకృత్యాలు ముగించుకుని కొలువుదీరి మంత్రి పురోహితులను పిలువమని తన స్వప్న వృత్తాంతం చెప్పగా, వారతనిని ధన్యుడ వని పొగడి ఇంకేం మీసంకల్పం నెరవేరింది కాబట్టి వెంటనే ఆలయంలో ప్రతిష్ఠా కార్యక్రమం ఆరంభించండి అన్నారు.

అక్కడ చిలుక తెల్లవారగానే మళ్లీ తోటకు వెళ్ళింది. {అప్పుడు గౌరి దాన్ని చూచి చెలులకు చూపి, అదుగో ఆ చిలుకను చూడండి మనవేపే వస్తూంది' అని చెప్పి దగ్గరకు వచ్చిన పిమ్మట దానికి నమస్కరించి, ఓ చిలుకా! నీ వెవరు. ఎందుకు వచ్చావు అని అడిగింది. అందు కది నేను రామ చంద్రుని పెంపుడు చిలుక నని స్వపరిచయం చేసికొని ఈ నాడు తెల్లవారు జామున అతడు నిద్రిస్తుండగా ఈ పురంచూడా మని వచ్చినాను. అన్నది. అది విని ఆమె నవ్వి నీవు మాయత్తవుడు పంపగా వచ్చినావు గదా! అన్నది. అందుకు చిలుక ఆమెను నీకూ అతనికి పెట్టింపెందుకు వచ్చింది అని అడిగి శివుడు నీపై కినుకతో రాలేదు. మా రామ చంద్రునిపై గల ప్రేమతో ఆయనకట్టించిన ఆలయంచూడటానికి వచ్చినాడు.' అన్నది.

అంత గౌరి ఆయన అగుడి నెందుకు కట్టించినాడు. శివు డతని నెందుకు కనిపించినాడు అని అడిగింది. అప్పుడది రామ చంద్రారెడ్డిగారి అన్న రామారెడ్డిగారు వెంకటేశ్వరాలయం కట్టించినాడు కాబట్టి శివకేశవులకు భేదం లేదని తలచి తన వంతుగా రామచంద్రుడీ ఆలయం కట్టించినాడు. అప్పుడతడు శిల్పులను పిలిచి ఆలయం కట్టిస్తుండగా పరమశివుడు తనకు ప్రత్యక్షమైనప్పుడే అందులో శివ ప్రతిష్ఠ చేయవలెననే సంకల్పం కలిగింది. అది తెలిసి శివుడతనికి ప్రత్యక్షం కావలెనను కున్నాడు కాని ఆ విషయం నీకు చెబితే రాజాలు మత్తులు. వారికి కనిపించ వద్దని వారిస్తా వని ఆనాడు నీకన్న మాటలాక పోవగా తీసికొని యిక్కడికి వచ్చి ఆయ నను కనిపించినాడు. ఇకఇప్పుడు నీ కొరకు పరితపిస్తున్నాడు. రావమ్మా! అని పిలిచింది.

అది విని ఆమె పతి స్వయంగా పిలువకుండా ఏలా వెళ్ళటం అని చెలులనుపిలిచి ఆలోచించింది. వారది విని ఆలు మగల మాట పట్టింపు ఏముందమ్మా! అద్దంపై పెసరగింజ ఆగినంతసేపు! అన్నారు. అది విని ఆమె బెట్టు వదలింది.

పిమ్మట చిలుక ఆమెను ఒప్పించి తీసుకువచ్చి శివునికప్పగించింది. అతడు సంతసించినాడు. ఆమె పతిపాదాలపై వ్రాలి తన తప్పు క్షమించమని ప్రార్థించింది. అతడామెను లేవనెత్తి ఓదార్చి, ఎదకు హత్తుకున్నాడు. అనంతరం ఆదంపతులు ఆ చిలుకకు శ్రీరామ మంత్రోపదేశంచేసి సెలవిచ్చినారు.

అది తిన్నగా వెళ్ళి రామచంద్రుని ఆస్థానంలో వ్రాలింది. అప్పుడతడు దాన్ని చూచి నీవెప్పుడూ నాప్రక్క నుండి చెవుల పండువు చేసేదానివి. ఈ నాడు తెల్లవారు జామున ఎక్కడికి వెళ్ళినావు. అని అడిగినాడు. అప్పుడది తాను పురంచూడటానికి వెళ్ళింది మొదలు శివపార్వతులను కలిపి నంతవరకు కథ అంతా సంక్షేపంగా

నిచ్చింది. అది విని సభవారు విస్మయావిష్టులైనారు.

ఈ శుభవార్త విన్న అనంతరం రామచంద్రుడిక ద్విగుణీకృతోత్సాహంతో తాను కట్టించిన ఆలయంలో శివప్రతిష్ఠ చేసి రాజ్యాన్ని కుమారుడైన పరశురామారెడ్డిగారికి అప్పగించినాడు.

స్వప్నాశ్వాసం –

పరశురామ భూపాలుడు రాజ్యాన్ని పాలిస్తుండగా ఒకనాడు బంగారుగుండు పాళ్యరం అవతలగల మలనుండి కొందరు చెంచులు వచ్చి వేటకు రమ్మని పిలిచినారు. ఆ చెంచులను వల్లమలనుండి వేటలకొరకు రామప్రభువులే కొనివచ్చి అక్కడ నిలిపినారట. వారి పిలుపునందుకొని పరశురామ భూపతి వేటకు వెళ్ళి అనేక మృగాలను చంపి చాల వైభవంగా పురప్రవేశం చేసి శయనమందిరానికి వెళ్ళినాడు.

ఇక్కడ పరశురామారెడ్డి వేటకు వెళ్ళే నాటి దినచర్య పారిజాతాపహరణంలోని కృష్ణుని దినచర్యవలె పురప్రవేశం పారిజాతం గైకొని ద్వారకలో ప్రవేశించిన శ్రీకృష్ణుని ప్రవేశంవలె ఉంది.

అతనికి సుఖనిద్రలో శివపార్వతులు కనిపించినారు. అపుడు పార్వతి అతనితో మీ తండ్రి గుడికట్టించగా నాపతి అందు కొనివసించటానికి వచ్చినాడు. ఆయనను విడిచి ఉండలేక నేను నిక్కడికి వచ్చినాను. నీ భక్తికి మెచ్చి యిపుడు ప్రత్యక్షమైనాము మీ తండ్రిగారు మా ఆలయం కట్టించినారు కాబట్టి నీవు మా ఉత్సవం ఏర్పాటు చేయించు.

మీ పెద్దతండ్రి అంజనగిరిపై వెంకటేశ్వరుని ప్రతిష్ఠించగా ఆయన అక్కగారా స్వామికి గుడిగోపురాలు కట్టించింది. మీ తండ్రిగారా విషయాన్ని ప్రబంధీకరించి నాడు. కాబట్టి ఇపుడు నీవు కూడ మీ తండ్రిగారివలె మా విలాసం వ్రాయించు అని సెలవిచ్చిరి. పిమ్మట వారంతర్ధానమైనారు

పరశురామారెడ్డిగారు మేల్కొని ఆ స్వప్నానికి ఆశ్చర్యపడి మంత్రియైన పట్టిపల్లి పురుషోత్తమరావు గారిని ఆచార్యుడైన అక్కలు రంగాచార్యులను తదితర ఆస్థానికులను పిలుచుకొని తనకు కలిగిన స్వప్నప్రకారం వినిపించి 'కావ్యనాటకాలంకారాలు తెలిసిన కవి ఎవరున్నారు?' అని అడిగినాడు. అపుడు వారు వేముల రామాభట్టును పిలిపించుమని చెప్పినారు. ఆయన వారిమాటపై అతనిని పిలిపించి తాంబూలజాంబూనదాంబరాలిచ్చి గౌరీవిలాసకృతిని రచింపు మని కోరినాడు. శివునికి కల్యాణోత్సవం కూడా ఘనంగా ఏర్పాటు చేసినాడు.

అపుడాయన కోరిక విని రామాభట్టు సంతసించి వారి వంశాన్ని వర్ణించి ఈ కృతిని ప్రారంభించినాడు. ఈయన తల్లిగారు కామంట్లనివాసియైన కోనయ్యగారి కూతురు వెంకమ్మగారు.

ఈ కృతి ఎప్పుడు రచింపబడింది తెలిసికోనే ఆధారాలు కృతిలో లేవు. కాని నాకు లభించిన ప్రతి దుందుభి సంవత్సర ఆషాఢ బహుళ ద్వాదశి బుధవారం- 8-8-1922 నాడు యామాలవరపు వాలుకోట వెంకన్నగారు బోగాలవాగయ్యగారికి వ్రాసియిచ్చినది.

కథాసంగ్రహం కొరకు నాకీప్రతిని మిత్రులు శివశ్రీ నాగలింగ శివయోగిగారు చూసే అవకాశం కలిగించినారు. వారి కేటలాగులో ఇది 56 వ ప్రతి. ఇటువంటి అమూల్యమైన అముద్రితాలు ఆయన ప్రాచ్య లిఖిత భాండాగారంలో ఇంకా చాలా ఉన్నవి. పాలమూరు జిల్లాలో ప్రసిద్ధ శ్లేషకావ్యమైన మధురవాణీ విలాసం కూడ మొదటిసారిగా శివయోగిగారి గ్రంథాలయం నుండే వెలుపలికి వచ్చింది కాబట్టి అలాగే తక్కినవి కూడా క్రమంగా వెలుగు చూడవలె నని ఆశింతము.

—•••—

బాలకవి శరభయ్య

—డా. గూడూరి నమశ్శివాయ

ఆరువది వసంతాలు నిండిన షష్టిపూర్తి సంస్కారానికి సన్నద్ధుడౌతున్న శ్రీ గుల్లంపల్లి శరభయ్య అన్న తలంపు మెదలటముతో నా మనస్సు ఆదేదో విస్మయములో మరేదో ఆనందములో పులకించింది. ఇప్పటి కప్పుడే అరువదియేండ్లు గతించినవా? శ్రీ శరభయ్య యీ ప్రపంచములోనికి వచ్చి. నాకింకా ఆయన నిన్న మొన్నటివాడుగానే కనిపిస్తున్నాడే? ఆయనతోటి చిరతర బంధము నాకా భావాన్ని కలుగ చేయడములో ఆశ్చర్యము లేదు.

కాటూరి మహాకవిచే పరిచయము చేయబడి ప్రతిభావ్యుత్పత్తుల మేలికలయికగా పేర్కొనబడిన శ్రీ శరభయ్యకు సంబంధించిన నా ఎరుకకే నలుబది యైదేండ్ల ప్రాయమువచ్చిన దంటే ఆయనకు అరువది సంవత్సరాలవయస్సు రావటములో పెద్దవిశేషమేమీ లేదు. విశేషమంతా ఆనాటికే ఆ పదునైదేండ్ల ప్రాయానికే బాలకవిగా, కాటూరి, దేవులపల్లి విశ్వనాథ మున్నగు మహాకవులచే సంభావింపబడుటలోనే రాశీభూతమైయున్నది. వాస్తవానికి గుల్లంపల్లి వంశము విద్యలకు

శాలాచి. బందరు హిందూ హైస్కూ-
లులో ఆంధ్రోపాధ్యాయులుగా పని చేసిన శ్రీ మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రి గారు శరభయ్య పితృపాదులు. వీరి సోదరులు శ్రీ వీరేశ్వర శర్మగారు గణుతి కెక్కిన విద్వాంసులు. ఆంధ్రగీర్వాణ భాషలలో దిట్ట. భాష్యాంత వైయాకరణులు, అలంకార శిరోమణి. చిట్టి గూడూరు, గుంటూరు, భీమవరంలలోని సంస్కృత కళాశాలల్లో సంస్కృతోపాధ్యాయులుగా పదంగల్లు కాలేజీలో ప్రిన్సిపాలుగా పనిచేసి పదవీ విరమణానంతరము శ్రీ రామలైః వీరి అంతేవాసిబృందము బహుసంఖ్యాకము. సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకుడు ఆంధ్రుల రాజకీయ చరిత్రలోని విస్మృతాధ్యాయముల ఎన్నిటినో త్రవ్వితీసి రాసులుపోసిన శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు యీ సదురులోని వారే. అనుషంగికమైన యీ విద్యా వ్యాసంగము సంప్రదాయబద్ధమైన అధ్యయన పరిపాటి వీరిత పరిశీలనాశక్తి కలిసి రెంటికి శ్రీ శరభయ్యను పండితునిగా తీర్చిదిద్దితే పూర్వజన్మకృతమైన కవితా శక్తిని సబాళించి ధారావాహినియై ఆయనలో క్రుళ్ళికెరింతలు కొట్టింది. అతనే మల్లంపల్లి శరభయ్యశర్మ. అతడు నాకు తమ్ముడు. మా పరస్పరపరిచయము వలంబదిరెండేండ్లనాటిది. ఒకరిని గూర్చి మరొకరికి శ్రీ కాటూరివారు చెప్పగా విండేరులము సమాచారోత్సుకులముగా మాత్రమే ఉన్నాముగాని పరస్పరదర్శనము సంభవింపలేదు.

కాని ఒకనాటి ఉదయాన విజయవాడలోని మాయింటికి ఒక వామనమూర్తి రాకకం వాటిల్లినది. అప్పటికాతని వయస్సు 14, 15 ఏండ్లుండవచ్చు. కల్లనిరూపములో అంతకన్న నల్లని కనుగవతో పొట్టిగా సన్నగా ఉన్నాడా బాలుడు. కాని తీర్చిన కోటీరుసంటిముక్కు, కాంతి రేఖలు వెదజల్లే కన్నులుమాత్రం నన్ను ఆకట్టుకున్నాయి. ఆ సుమవామూర్తి బలము ఎట్టిదో గాని నాడు మొదలుగ నేటి వరకు మామనస్సులు అవ్యాజంగా నిర్వ్యాజప్రేమానురాగాలతో పెనవేసుక పోయాయంటే అతిశయోక్తి కాదు. సరే మాటామంతీ జరిగిన తర్వాత రాకలోని అంతర్యమేమని ప్రశ్నిస్తే శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారిని దర్శించా అని ఆకాంక్షను వెలిబుచ్చాడు.

అతని అభిలాషను తీర్చడము తన ధర్మ కర్తవ్యముగా భావించి శిరసాగరము బిల్డింగ్సుకు తీసుకవెళ్ళాను. అచ్చట పాం కడలిలో శేషతల్పముపై పవ్వళించిన ఆదివిష్ణువులాగ మంచమెక్కి తలగడ దిస్సుం పెద చల్లుతు కృష్ణాంగుడైపరుండి సాహిత్య గోష్ఠి సల్పుచున్న ఆ వృద్ధమూర్తిని, మూర్తీ భావ సరస్వతిని, శతావధానిని దర్శించి పులకితగాత్రుడై పాదపద్మముల కడ మోకరించి సుస్వరంగా తన వివరములు చెప్పికొని ఒకశ్లోకము రెండుపద్యములను ఆశువుగా చెప్పినాడు.

దిగ్దంతి సాంద్రమద గంధవిహారికీర్తి
శ్రీచందనేన సమలంకృత దివ్యదేహం
భాషావతార మఖిలావని పాలమౌళి
సంసేవ్య మానపద పంకజమాశ్రయామః

అనయంబున్ భవదీయదివ్యకవితా
వ్యాహారమాధుర్యమై
తనరన్ శాశ్వతశర్మద మ్మనఘ నం
తస్స్వామి పై మేము తా
ల్చిన శ్రీనాథుని సోమనాథునివలెన్
లెన్ దేవయన్నాళ్ళనా
యొనరింపగల భావనా తపములో
జోపండె ఈ రాకతో
ఎవిదా గాని యెఱుంగరానిది పితా!
యామిమ్ము గారించు వాం
ఛవమున్ తొల్లిటి జన్మలోని వసుచున్
తర్కించుచు నేదేవనే
డవితర్క్యమ్మగు దర్శనంబిడి తివా
పాశీ కండె భాగ్యమ్ముకం
దొక కత్యంత వినోద దర్శనడవౌ
దౌ కాదొకీ యంచెంచితిన్.

శ్రీ వేంకటశాస్త్రిగారు ఈ పద్యములు విని చాలా సంతసించి నిండు మనస్సుతో ఆశీర్వదించి ఈ ప్రజ్ఞ వలయు పాండిత్యమును సద్గురుసేవను పొందదవుగాక అని ఆశీర్వదించారు

శ్రీకాటూరి వారిని గూర్చి శరభయ్య ఆచిన్నవయస్సులో చెప్పిన పద్యాన్ని-

'తేనెలూరు వాకలయి
తీయనిపల్కుద గీతికామధు
శ్రీనివహమ్ము నట్టు విల
సిల్లెడు సుందర నందమాధవో
ద్యానవరసాల పల్లవర
సాతి కషాయిత కంఠ కోకిలా
నూనకృతజ్ఞతా మృదుమ
నోహర గీతము లాలకింపుమా॥

చూస్తే ఎంతటి ధారాశుద్ధి పరిపుష్టి గల రసవత్కవిత్వము వచింపగలశక్తి ఆతనికలవడిందో తెలియనౌతుంది. తరువాత నన్ను శరభయ్య కలసినది భాషా ప్రవీణ పరీక్షలో ఉత్తీర్ణుడైన పిమ్మట స్వల్పకాలము చిట్టిగూడూరు కళాశాలలో ఉపాధ్యాయపదవి నెఱపి అటనుండి మద్రాసు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్సు లైబ్రరీలో పది సంవత్సరములు పనిచేసి ఆంధ్రరాష్ట్రావతరణానంతరం రాజమహేంద్రవరం పా ర శా ల కు బదిలీరై ఆంధ్రోపన్యాసకులుగా పనిచేసి పిమ్మట ఆ పట్టణములోనే ఇతరుల కామాతమ్ము సదనం ఓరియంటల్ కళాశాలలో పనిచేసి ప్రిన్సిపాలై కొన్ని నెలల క్రితమే రిటైరయినారు. మనశరభయ్య శర్మగారు విద్యార్థిలోకంలో మంచి సమర్థాధ్యాప

మనుగా చేసి తెచ్చుకొన్న శరభయ్య గారు ఆదేశమహాయముతో సద్విమర్శకుడుగా వ్యాఖ్యాతగా ఖ్యాతిగాంచారు. వారి వంశమునకు కూర్చిన వ్యాఖ్యసంస్కృత మూలములతో పరిపోల్చుచూ తెలుగు పురాణములలోని ఆయా ఘట్టాలను చూపిస్తు చేయుచు అద్వైమర్శనలను విపులీకరించుచూ వ్రాసి ప్రచురించిన వ్యాసములలో శరభయ్యగారి వ్యాఖ్యాన నైపుణ్యము సమాలోచనశక్తి కొట్టవచ్చినట్లు కన్పట్టుతూ వుంటాయి.

కవికుల తిలకుడగు కాళిదాసు పై తనకు గల శ్రద్ధాభక్తుల కారణముచే ఏమో చెప్పలేముగాని కావ్యములలో కుమార సంభవమును గద్యరూపముగాను నాటకములలో మాళవికాగ్ని మిత్ర విక్రమోర్వశీయములను తెలుగు చేసి ప్రచురించినాడు

ఆంధ్రసంస్కృత సాహిత్యాధ్యయన ప్రభావము శ్రీ శరభయ్య కవితాధారకు మంచి పుష్టిని చేకూర్చి పెట్టినది. సహజ సిద్ధమైన కవితా ప్రతిభకు నిండైన శబ్దశక్తితోడై నిలబడింది.

అనితరపూర్వము శ్రీ చాటూరి వారిపై తన 18వ ఏట చెప్పిన పద్యములోని నైసర్గిక తదుపరి ఎట్టిప్రౌఢమగుసాహిత్య శక్తిని నిరూపించు కానివదో! ఆనాట్టూరి వారు చెన్నపురి ఆంధ్ర మహాసభ వారు మద్రాసులో ఉపన్యసించిన సందర్భములో మృదుమధురంగా చెప్పినపద్యాలలో స్పష్టమవుతుంది.

ఆరంభించిన పంచవన్నెలయు [illegible] రాంబుఖల్ [illegible] గారిమ్మన్ [illegible] తేట తెల్లవలు [illegible] సాంద్ర కర్పూర [illegible] గర్భ [illegible] కాళికే దార శ్రేణులు రూపు [illegible] కవితాతత్వంబుల భద్రమే.

భద్రమే సుందరీవంద భావపరిధి
వెలుగుప్రణ యార్చి చదివి, దిగ్వలయ
తిమము

లా త్రిగిల వెనుదీసి రెత్తు మిాధ
లా [illegible] మిరమైన, సుమహాకారంభమునకు
పాల స్కృదుఖ [illegible] బ
మాలాకీలార్చి వెలదమున్నింగిన రూ
తాలిమికి నాటుకోటలం
తేలాతిక్రమము లేని చిత మహత్పురుషా.
అనవసరత కావ్యశీలన
జనితోత్కళికా [illegible] ఉంచలమతి నై
గను వెదకి కాంచు నేశక
దివాంతమందు రుగుదించితిన్ బతినాటన్.
నీతుమభవము దట్టి డో
మాయూరా! నినుగన్న పూర్వమహితాంధ్ర
కవి

కాయక తేజస్సన్నిధి
రాయిరయిద మాన్పడి విక్రమతాధీనముగాగ.
నీకదకంబ నివ్వటిలం
వెంట్యాము లిరుయ్యవ వాడు ముమన్నగా
వాకసుధాకమైనది
సమ్మాన మాదిరి తీపురేచు [illegible]
ద్వీక రఘురమ్మగా [illegible]
వెల్వం కాగయి తీరకందమున్
శ్రీకర దృష్టిచే బరవ
[illegible] మహారాష్ట్ర [illegible]
సమః నైకొన్న కృతాంతశేషమునకున్
[illegible]
వ్య చిరిన ప్రతిభాముడు ప్రకట [illegible]
పత్రిక తో దారద
ర్శన భాగ్యమ్మునకున్ హితత్వమునకున్
స్వాదుప్రిభాలాపవ
ర్తనకున్, వైశ భావసుందరకు, తెం
దమ్మందునై వాడ్యతన్.

శ్రీ శరభయ్యకర్మ జన్మతః వైష్ణవ-చింతాధారుడు. నిత్య శివపరిరసా [illegible] తుడు. చిచ్చినము సహవచనములతో నిత్య సమయములలో మహాత్మ్య సపూర్వకముగా శివాభిషేక మొనర్చి గాని,

హరిచే చింతని సాంప్రదాయికము అయిన చిత్రాల కటాక్షమున వాగర్థ ప్రతిపత్తి పడసిన సిద్ధుడు. కావున నే అతని రచనలలో శబ్దముల కోలాహలం అంత సౌష్ఠవముగా బలీయముగా కనపడుతుంది. అట్లని సంకుచిత సాంప్రదాయ కవి అతని కనుక రాదు. [illegible] నవీనదృష్టితో దర్శించు సుమరస భావమును అతడెఱిగిన [illegible] కాడు. అందు గద్యము చేసినారు. సగుణ సాకారములు దాటి, నిర్గుణ నిరాకార శుద్ధ జ్ఞాన పరబ్రహ్మమును కీర్తించినాడు. అతని తెలుగోపాలశతకము దీనికి ఉదాహరణము. శ్రీ ఎక్కిరాల వారి మాటలలో అది కవితైకనిధి వ్రాసిన వైష్ణవశతకము. సజాతి మతములు విజాతీయములు భావముల చే తిరస్కృతములు కాని శివవిష్ణు పరబ్రహ్మము అంతటి తెలుగోపాలుడు. శైలానుమాన ప్రముఖ గణములమధ్య ఆసీనుడైన శివునకు వైష్ణవసార్వభౌముడో అని కీర్తించుచు వంగ [illegible] దిద్దిన తెనాలి రామకృష్ణకవివలె శ్రీ మల్లంపల్లి శరభయ్య గార్లు [illegible] తెలుగోపాలుడై ఈ శతకమున అక్షరాక్షరాన గోచరిస్తాడు. అది ఒక అపురూపపుంజాడితి అనుభవైక వేద్యము అందు అతడొక రహస్యరత్నము. అట్టివానితో కలువడిన ఈ తెలుగోపాల శతకము. ఆ సాహిత్య మూర్తుడు తన కవితా మహోన్నమున తయారు చేసిన రచనలలో ఒకటి. దాని [illegible] లాప్రాంతంగా దొరకొంటే మా ఒకచోట అలంకారరచన కలదు. అది ఒకచో జ్ఞానదీపిక. తెం [illegible] కావలి [illegible] ఒకచో శుద్ధప్రేమ. చిర సుందరుడు తెలుగోపాలునితో నిర్విశాక సాన్నిధ్యం. మరొకచో నిర్వాణ శక్తి. అసహ్యవందుని అనంతశక్తి ఉంటాడు, లీన మైన అనురాగము. కావున నే శ్రీ శరభయ్య తెలుగోపాల శతకమున జ్ఞానయోగిగా, భక్తునిగా

సంస్కృత సాహిత్య చరిత్ర-ఒక సమీక్ష

—శ్రీ ఇప్పగుంట సాయిబాబా

డాక్టర్ మాదిరెడ్డి గోపాలరెడ్డిగారు, వారి అర్ధాంగి డాక్టర్ సులోచనారెడ్డిగారు జంటగా వెలార్చిన సత్కృషి 'సంస్కృత సాహిత్య చరిత్ర' నిర్మర్యాదమైన సంస్కృత సాహిత్యచరిత్రను వీరి రచన కళ్లకట్టింది, ఆంగ్లంలో పెక్కు సంస్కృత సాహిత్య చరిత్రలు వెలసినవిగాని, తెలుగులో చాల తక్కువ ఉన్నంతలో వీరి కృషి, పట్టుదల ప్రశంసార్హము. వీరి రచనలో వైదిక లౌకిక వాఙ్మయాలను ఒకే సంపుటిలో నిబంధించడం మంచి పని.

నేడు లభించుచున్న వైదిక వాఙ్మయం అల్పాంశం. ఎన్నో కృతులు అముద్రితాలే కాక, సరియైన వివరణ పట్టికలు లేనందున, అవి అపూర్వం పశ్యాలై, వాటి పేర్లు కూడ తెలియుట లేదు లిఖిత తాళ ప్రతులు జపాను దేశ బౌద్ధారామాలలో తలదాచుకొని ఉన్నవి అవి ఏడు - ఎని మిది శతాబ్దాల క్రితమే మనదేశమునుండి జపానుకు చేరినట్లు ఆ బౌద్ధారామాల అధ్యక్షులు చెప్పుచున్నారు.

క్రీ ౧౪౦ ప్రాంతపు జయన్త స్వామి ఋగ్వేదపు శాఖలపై వ్యాఖ్యలను వెలార్చినాడు. ఇతనిని గ్రంథకర్తలు మరచుట చిత్రము

నష్టబ్రాహ్మణములు - పైంగి గాలవ, చరక, జాబాల, మైత్రాయణీ, తుంబురు, శంకతి, భాగవేయ, భాల్లవి, రౌరుకి, కాట్యాయన; శైలాలి కాపేయ - ...

రఘువంశంలో మొత్తం ౨౫ సర్గ లున్నవి. నేడు లభిస్తున్నది అసంపూర్ణ రచన. చివరి ఆరుసర్గలు కొన్ని శతాబ్దాల క్రిందటే వేరుచేయబడినవి. ఈవిషయంపై డాక్టర్ శ్రీధర పోవాని వ్రాసిన వ్యాసం ఇందిరాగాంధి అభినందన గ్రంథః 'ది స్పిరిట్ ఆఫ్ ఇండియా' రెండవ సంపుటంలోని ౭౮,౫౧ పుటలు చూడనగును. బౌద్ధ పండితులైనా అశ్వఘోషుని బుద్ధచరిత్రలో ౨౮ సర్గలు ఉండుట కాని నేడు ౧౪ సర్గలే లభించుచున్నవి

ప్రవరసేనుని కృతి సేతుబంధం కారసేని ప్రాకృతంలో వ్రాయబడింది. దానికి చేర్చబడినది సంస్కృత ఛాయ 'కాని' 'సంస్కృత వ్యాఖ్యానం' కాదు.

ఉత్ప్రేక్షావల్లభుని కాలం ౧౭ వ శతకం పూర్వం. పరం మాత్రం కాదు. నిశ్చితంగ నిర్ణయించే సాధనాలు లేవు

భాసుని రూపకాలకు తాళప్రతులు పెక్కులు నేడు లభించుచున్నవి అభిషేకనాటకానికి ఏడు ఆరు తాళప్రతు లున్నవి. కొన్ని తాళప్రతులందు రూపకముల పేర్లు వేరుగ ఉన్నవి. కనుక తిరిగి సుపరిష్కృత రూపంలో భాసుని రూపకాలు ముద్రించబడాలి. నేటి ముద్రిత రూపకాలలో అపపాఠము లున్నవి బాలచరితకు తాళప్రతులలోని నామము 'కంసవధ'

కాళిదాసు కాలమును గురించి, గ్రంథకర్తలు చేసిన చర్చబహుధా ప్రశంసనీయము. దీనిని విమర్శకులు గమనించాలి.

చారుదత్త రూపకం - ఎనిమిది అంకములమితి గలది లభించింది డాక్టర్ కే వి. శర్మగారి సవ్యాఖ్యానంలో ౧౯౫౪-లో ముద్రితమైనది కానికర్త కూద్రకుడుగ పరిష్కర్త నిర్ణయించారు.

క్షేమేశ్వరుని నైషధానందం వెలువడింది. ఇతని నాటకకళ అత్యద్భుతం.

...గా ప్రేమసాధకుడుగా గోచరిస్తాడు అట్టి. ఆ భావనయే అట్టిది.

అసామాన్యోత్ప్రేక్షకతయే అట్టిది ఆ కల్పనసిద్ధియే అట్టిది ఆ ధర్మావేశములో. అతడు పలికినపద్యములలో ఒకచో కోకిల గానం మందార మకరందము, ఒకచో జయదేవుని వీణామీటులు, పద్మావతీ చరణ చారణము, మరొకచో లీలాశుకుని అమృతపు చినుకులు, కాదు కట్టుకొంటే, సూర్జటి రామకృష్ణకవుల శైలీగాంభీర్యము నిండి ఆవరించి వుంటుంది

శరభయ్యగారు మంచివక్త. సాధారణంగా అతడు మాటాడేటప్పుడు కత్తి కాగ్నింధమవుతుంది. కాని నిండు సభలో ఒక గంభీరవిషయముపై ప్రసంగించునప్పుడు అతని వాక్శక్తి అనిరుద్ధమై అనర్గళమై పొంగిపొరలు తుంది. నిజంగా విచిత్రాతి విచిత్ర విషయము మహాకవి కాళిదాసుపై విజయవాడలో కొన్ని నెలల క్రితము ప్రసంగించినపుడు మహా ప్రవాహములో సాగిన ఆ ఉపన్యాసము వింటుంటుడని మాటకైతడవని విషయము నకై విలంబన చేయని ఆశద్ధమోన ఇప్పటికి నా చెవులలో మోగుతున్నట్టుగా వుంటుంది.

సర్వవిధాల వస్తిఉత్సవమును కర్తవు. శరభయ్యసాహిత్యమర్మజ్ఞుడు, విద్వత్కవి, శిరోపాసకుడునైన శరభయ్య గారికి బంగారుకంకణమును బిగించిన అయురారోగ్య భోగ్యాలు నైభవంగా ప్రాప్తి గలవని భావిస్తున్నాను.

—0—

చక్కని రచయిత. గ్రంథకర్తలు చండకౌశికమును గాని, నైషధానందమును గాని చదివినట్లు లేదు. ఇతని కాలము క్రీ. ఐదు - ఆరు శతాబ్దాల మధ్యలో. ఇతడు వాడిన ప్రాకృతాలను బట్టి ప్రాచీన రూపక కర్తగ కనబడుచున్నాడు.

డాక్టర్ కాళీకుమార్ దత్తగారు పరిష్కరించిన 'కుందమాలా' (౧౯౬౪) ను గ్రంథకర్తలు చూచినట్లు లేదు. పరిష్కర్త పీఠికలో ఎన్నియో విషయము లున్నవి. కాలము ఐదవశతాబ్దిగ నిర్ణయించినాడు. ఇదియు ప్రాచీన రూపకమే. కవిత్వము మధురము, భావాలు సరసములు.

పదమూడవ శతాబ్దికి చెందిన దుర్లభుడు ఋతువర్ణనమ్' అనే లఘుకావ్యాన్ని సరసంగా, చక్కంగ వ్రాశాడు. ఇది ముద్రితమే.

భర్తృహరి శతకత్రయానికి ఆచార్య దామోదర కోసంబి ఒకసంశోధిత ముద్రణను వెలార్చినాడు. దీనిని భారతీయ విద్యా భవనం, బొంబాయి ౧౯౪౮ లో ప్రచురించారు. అవశ్యం చూడవలసిన గొప్ప ముద్రణ. దీనిని గ్రంథకర్తలు చూచి ఉంటే సవరణలు చేసుకుంటారు.

శ్రీ గీతగోవిందం అనుట 'ఒప్పు' కవీంద్ర వచన సముచ్చయం' విద్యాకరుని సుభాషిత రత్నకోశం' లో మూడవ భాగం. దీనిని పరిష్కరణ పూర్వకంగా హార్వర్డు విశ్వవిద్యాలయం వారు ౧౯౫౭ లో ప్రకటించారు.

సుబంధుః 'వాసవదత్త' ను తెనాలి రామకృష్ణకవి కందర్పకేతు విలాసం అనే పేరుతో తెనిగించాడు. కతిపయపద్యాలే లభ్యాలు. దండి మూడవ రచన నిస్సందేహంగా రాఘవ పాండవీయం అనే శ్లేష కావ్యం. భోజుని శృంగార ప్రకాశం దీని ప్రారంభ పద్యం పేర్కొంది. హర్షుని ఆస్థానాన్ని దర్శించి ఉంటాడు అనుటకు ఈ శ్లోకం ప్రబలతార్కాణం,

'వసుదేవ హిండీ' బృహత్కథకు కొరసేని ప్రాకృత రూపాంతరం. దీని కథానాయకుడు వాసుదేవ కృష్ణుడు కాదు. కృష్ణుని తండ్రి వసుదేవుడే. దీనిని ౧౯౩౦-౩౧ సం॥లలో రెండు సంపుటాలుగ ప్రకటించారు. కాని అసమాప్తమయం. అంత్య భాగాలు ఎన్నో.

గంగరాజు దుర్వినీతుడు (౬వ శతాబ్ది) బృహత్కథను సంస్కృతీకరించినట్లు చెప్పాడు. ఇది కూడ లభించుటలేదు. భోజుడు శృంగార ప్రకాశంలో ఒక శ్లోకాన్ని ఉదాహరించుట వలన ఈ సంస్కృతీకరణ శ్లోకాలలో జరిగి ఉండవచ్చు. కథాసరిత్సాగరం కాదు, బృహత్కథాసరిత్సాగరం అనుట ఒప్పు-బృహత్కాంగర్భంలో కలిసి పోయినట్లు ది.

'భావప్రపంచకథ' అనుట తప్పు, 'ఉపమితిభవ ప్రపంచకథ' అనుటయే ఒప్పు కూడ. దీనికర్త సిద్ధర్షి.

మలి ముద్రణలో కొన్ని పొరపాటులను దిద్దుకొని, అచ్చుతప్పులు లేని గ్రంథాన్ని ప్రకటిస్తారని ఆశిస్తాను.

... ...

బాపిరాజు అసంపూర్ణ నవలలు : ఒక సమీక్ష

— డాక్టర్ వి. సిమ్మన్న

ఆధునిక ఆంధ్ర సాహిత్య చరిత్రలో శ్రీ అడివి బాపిరాజుది అద్వితీయమైన స్థానం. సుప్రసిద్ధ నవలాకారుడైన బాపిరాజు అటు సాంఘిక నవలల్ని, ఇటు చారిత్రక నవలల్ని వ్రాసి సవ్యసాచి అయ్యారు. వీరి నవలల్ని స్థూలంగా రెండురకాలుగా విభజించవచ్చు. ఒకటి సాంఘిక నవలలు, రెండు చారిత్రక నవలలు.

నారాయణరావు, తుఫాను, కోనంగి, నరుడు, జాజిమల్లి. మొదలైన ఐదు సాంఘిక నవలలు, హిమబిందు, గోన గన్నారెడ్డి, అడవి శాంతిశ్రీ, అంశుమతి, మధురవాణి, శిలారథము, కైలాసేశ్వరుడు మొన్నగు ఏడు చారిత్రక నవలలు ఈ చారిత్రక నవలలు ఒక్కొక్కటి ఒక్కొక్క యుగానికి సంబంధించినవి.

'హిమబిందు' ఆంధ్ర శాతవాహన కాలానికి, 'గోన గన్నారెడ్డి' కాకతీయుల కాలానికి, 'అడవి శాంతిశ్రీ' ఇక్ష్వాకుల కాలానికి 'మధురవాణి' తంజావూరు కాలానికి, శిలారథం' విజయనగర కాలానికి, కైలాసేశ్వరుడు' చాళుక్యుల కాలానికి సంబంధించినవి.

మధురవాణి, శిలారథము, కైలాసేశ్వరుడు, అను మూడు చారిత్రక నవలలు అసంపూర్ణంగా ఉండిపోయాయి.

మధురవాణి

బాపిరాజుగారు 'మీజాన్' దినపత్రికకు సంపాదకులుగా ఉన్న రోజుల్లో 'మధురవాణి' నవలను వ్రాశారు. వ్రాసినంతవరకు అచ్చు అయింది 190 పేజీలు. బాపిరాజుగారి పెద్దకుమార్తె శ్రీమతి రాధా వసంతగారి దగ్గర ముద్రితమైన పేజీలు ఉన్నాయి. తర్వాత నవల అసంపూర్ణంగా ఉండిపోయింది.

తంజావూరు నాయక రాజుల్లో కవి, రసజ్ఞుడు, ప్రముఖుడునైన రఘునాథ

నాయకుని చరిత్రకు సంబంధించిన మధురమైన నవల ఇది. రఘునాథ నాయకుని కొలువులో కథ ప్రారంభమవుతుంది. ఈ నవలలోని కథ అంతా, రఘునాథ నాయకుడు, మధురవాణి పాత్రల చుట్టూ తిరుగుతుంటుంది.

రఘునాథ నాయకుని కొలువులో 'మధురవాణి' నవల ఆరంభమవుతుంది. కవులు మిరుమిట్లు గొలిపేటట్లు కొలువు జరుగుతుండగా గురువుగారైన గోవింద దీక్షితుల యింటిముందు ఏమవుతుంది. ఆ సందర్భంలో రఘునాథ నాయకుని పరీక్షించడానికి ఎంతో సుందరమైన బాలికలు వస్తారు. ఆ సుందరాంగుల్లో అపురూప సౌందర్యవతి అయిన చెంచులక్ష్మిని యువరాజు చూచి ముగ్ధుడవుతాడు. చెంచులక్ష్మి కూడా యువరాజును చూచి ఆకర్షితురాలౌతుంది.

చెంచులక్ష్మి వేశ్యకుల సంజాత. తల్లి మరకతవల్లి. రఘునాథ నాయకుని కోరినట్లు మోహనాంగి ప్రియురాలు. విశిష్టమైన ప్రతిభ అందాల బొమ్మ చెంచులక్ష్మి. చెంచులక్ష్మి గోవింద దీక్షితుల శిష్యురాలు. గురువు దగ్గర సంగీతం, నాట్యం, కవిత్వం సకల విద్యలు శ్రద్ధగా నేర్చుకుంటుంది.

ఒకరోజు గోవింద దీక్షితులు అందాల భరిణి చెంచులక్ష్మికి పాఠాలు చెప్తుండగా రఘునాథ నాయకుడు అక్కడకు వస్తాడు. గురువు రఘునాథ నాయకునకు చెంచులక్ష్మిని పరిచయం చేస్తాడు. ఆమె భావి కోడలు రాలని యువరాజు మాట్లాడకపోవడాన్ని గమనిస్తాడు. అంతకుముందే రఘునాథ నాయకునకు కళావతి రామభద్రాంబ అనే ఇద్దరు భార్యలుంటారు. చెంచులక్ష్మిని వివాహించి మూడవ భార్యగా స్వీకరిస్తాడు. అప్పటి నుండి చెంచులక్ష్మిని రఘునాథ నాయకుడు 'మధురవాణి' అని పిలుస్తాడు.

వేదవతీ అగ్రహారంలో వైశ్యకుల పుట్టిన కుమారుడు వేదపురి వెంకటకవి. వెంకటకవి చిన్నతనంలో వేదశాస్త్రాలు బాగా నేర్చుకుంటాడు. తండ్రి మరణించడంతో ఇంటిబాధ్యత అంతా వెంకటకవి మీద పడుతుంది. తండ్రి మంత్రిగా పనిచేసిన దంతో నిజదర్బారు ఆస్థానం నుండి డబ్బు రావడం ఆగిపోతుంది. స్వస్థలమైన విదుద నోలో ఉండక కుటుంబసమేతంగా చంద్రగిరి రాజైన వెంకటపతి రాయల కలుసుకోవడం కోసం దక్షిణయాత్రకు బయలుదేరుతాడు. త్రోవలో శ్రీశైలం, మంగళగిరి, శ్రీకాళహస్తి మొదలైన పుణ్యక్షేత్రాల్ని సందర్శించి దక్షిణయాత్ర మానుకొని తంజావూరు చేరుకొని గోవింద దీక్షితుల దగ్గరకు వెళ్ళి రాజదర్శనం ఇప్పించమని కోరుతాడు. గోవింద దీక్షితులు వెంకటకవి బహుభాషా పాండిత్యానికి మెచ్చుకొని రాజదర్శనం ఇప్పిస్తానంటాడు. ఇంతటితో 'మధురవాణి' నవల అసంపూర్ణంగా ఆగిపోయింది.

అసంపూర్ణంగా ఉన్న 'మధురవాణి' నవలను డాక్టర్ ఊట్కూరి లక్ష్మీకాంతమ్మ పూరించారు. దీనిని 'ఆంధ్రభూమి' అనుబంధం ఆదివారాల్లో ధారావాహికంగా ప్రచురించారు.

శిలారథము

విజయనగర సామ్రాజ్యాధిపతి అయిన శ్రీకృష్ణదేవరాయల చరిత్రకు సంబంధించిన చారిత్రక నవల 'శిలారథము'. ఈ నవల ప్రారంభంలోనే ఆగిపోయింది. బాపిరాజుగారు ఈ నవలను తన పుస్తకంలో సంగ్రహంగా వ్రాసుకున్నారు. ఆ కథ ఇది.

హరిహర రంగనాయకుడు, విజయనగర సామ్రాజ్యాధిపతి అయిన శ్రీకృష్ణదేవరాయల కొలువులో ఉంటాడు. రంగనాయకుని కుమారుడు చెన్నకేశవనాయకుడు. ఇతడు చిన్నప్పటి నుండి తండ్రితో యుద్ధాలకు వెళ్ళేవాడు. ఒకనాడు ఉమ్మత్తూరులో జరిగిన యుద్ధంలో శ్రీకృష్ణదేవరాయలకు అంగరక్షకుడుగా ఉన్న రంగనాయకుని ఇమ్మడి చోళ్క నాయక ఒడయరు దొంగదాటుగా చంపుతాడు. తన తండ్రిని చంపిన ఇమ్మడి చోళ్క నాయక ఒడయర్ తల తీస్తాను అని చెన్నకేశవ నాయకుడు శపథం చేస్తాడు. అంతేగాక ధర్మయుద్ధంలో చంపుతానని విరూపాక్ష దేవాలయంలో శిలారథం వద్ద ప్రతిజ్ఞ చేస్తాడు. అన్న ప్రకారము చెన్నకేశవ నాయకుడు ముఖాముఖి పోటీలో ఇమ్మడి చోళ్క నాయక ఒడయర్ ను చంపుతాడు. దీనితో అతని కసి తీరుతుంది ప్రతిజ్ఞ నెరవేరుతుంది. ఇంతటితో కథ ముగుస్తుంది.

కైలాసేశ్వరుడు

వీర బ్రాహ్మణ వంశస్థుడైన శిల్పి లోకేశ్వరాచార్యుని వంశ వర్ణనతో కైలాసేశ్వరుడు నవల ప్రారంభమవుతుంది.

ఆంధ్రచాళుక్య సామ్రాజ్యంలో పేరు ప్రఖ్యాతులు గడించిన ఉత్తమ శిల్పి నాగమాచార్యుడు. నాగమాచార్యుల కుమారుడు లోకేశ్వరాచార్యులు ఉత్తమ శిల్పి. ఇతడు అర్ధనారీ విగ్రహం చేయాలి అని తలుస్తాడు.

రాష్ట్రకూట కృష్ణ మహారాజు రాజనీతి చతురుడు. సర్వదక్షిణాపథానికి రాష్ట్రకూటులు మాత్రమే చక్రవర్తులుగా ఉండాలని అతని కోరిక, ఆశ కూడా. ఈ నవల ఇంతటితో అసంపూర్ణంగా ఆగిపోయింది.

బాపిరాజుగారు ఈ మూడు చారిత్రక నవలల్ని పూర్తిచేసి ఉంటే ఎంతో బాగుండేది. దురదృష్టవశాత్తూ ఈ నవలలు అసంపూర్ణంగా ఉండిపోయాయి. సహృదయ సాహితీ లోకానికి ఇది ఎంతైనా తీరని నష్టం.

—0—

కథకచక్రవర్తి చింతా దీక్షితులు

— శ్రీ మంతెన సూర్యనారాయణరాజు

'వింత భావాల వెతకడానికి
వింత బాటలు వ్రాయడానికి
చింతా దీక్షితులు లాక్కెళ్ళే మా
కెంతో నచ్చాడు
కవికుమారుడనేనా అంటూ
కావ్యగీతాలల్లు కొంటూ
గీతమాలిక అంచు విచ్చి
కన్నుపట్టాడు
కాలవృత్తపు ఖైత్తు నుండీ
దవ్వు దవ్వుల వింతలను మా
మూలు మానవ మాత్ర దృష్టుల
విండి చూస్తాడు
నెమలికన్నుల నిలిగన్ను
కొమ్మలల్లో వెల్ల వేసీ
గట్టి మాటలు వాదిగి ఇట్టే
ఇల్లు కడతాడు!'

ఈ గేయం సామాన్యుడు వ్రాసిందికాదు. చింతా దీక్షితులుగారిని గురించి దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రిగారు వ్రాసింది. ప్రసిద్ధ ఉర్దూకవి అసగర్ గొండ్వీ' సృష్టిని ఒక కథగా ఊహించి అసలు కథను ఉండవలసిన అక్షరాలు ధ్వనింప చేస్తూ యిలా అంటాడు.

'మన్జూహుంకొరేసే అఫ్సానయే మాస్తి
బిఖ్ ఖాబ్ హైంకొ అఫ్సానెహై
అందాజె బయాం హై'

అని. అంటే స్వప్నం అనగానే కల్పన. యథార్థం అంటే వాస్తవం. కథన కౌశలం అంటే భావ, శిల్పం ఇటువంటి వని మనం తెలుసుకోవాలి. గడిచిన ఏడు దశాబ్దాల నుంచీ తెలుగు భాషలో కథానిక ఉత్తమసాహిత్య ప్రక్రియగా సుస్థిర రూపాన్ని పొందగలిగింది.

మనకున్న తెలుగు కథారచయితల్లో తన దంటూ ఒక ప్రత్యేక బాణీని ఏర్పరచుకున్న వ్యక్తి చింతా దీక్షితులుగారు. ఆయన నాలుగు కాలాలపాటు నిలిచిపోగల చక్కని చిక్కని కథలు ఎన్నింటినో తెలుగుపాఠకులకు అందించారు. రాశికన్నా వాసికెక్కువని ఆయనగారి కథలన్నీ.

ఇక కథారచయితల పరంగా ముచ్చటించాల్సివస్తే తెలుగులో ధ్రువతారలుగా నిలిచినవారు మాత్రం కొందరే అవుపిస్తారు. వారిలో శ్రీపాద, మల్లాది, పాలగుమ్మి పద్మరాజు, కొ. కు, రా. వి. శా., మధురాంతకం రాజారాం, రావూరి భరద్వాజ, రావిశాస్త్రి, కాళీపట్నం, పెద్దిభట్ల, మునిమాణిక్యం మొదలైన వారిని ఎందరినో చెప్పుకోవచ్చును. వారి కథలే వారిని చిరంజీవులుగా చేసివేశాయంటే అతిశయోక్తి కాదేమో! అసలు విషయానికి వచ్చినట్లైతే దీక్షితులుగారి 'స్కెచెస్' మినహాయిస్తే కొన్ని మౌలికమైన కథలు ఉదాహరిస్తాను. ముఖ్యంగా వాటిలో స్వీయచరిత్ర, గాలిపటం, సుగాలీకుటుంబం, వెంచుకుంతలు, అగ్రహారావత్సం, ఊరి పేరు, కాటికంలో, శంచురాణి, అభిప్రాయభేదం, మనిషికోతి, దేశభక్తి, పాకశాస్త్ర పరీక్ష, సూపర్నెంటు మొదలైన ముఖ్యమైనవాటిని పేర్కొనవచ్చును.

దీక్షితులుగారు కేవలం కథారచయితేనా అంటే కాదేమో. కవి, వ్యాఖ్యాకర్త, రూపక నిర్మాత వగైరా శక్తులెన్నో ఉన్నాయి ఆయనకు. చదువుతో పాటు చక్కని దేశీయమైన వేషభాషలతో పాటు సంస్కారం కలిగిన మహామనిషి ఆయన. ఉపాధ్యాయవృత్తి అవలంబించకపోయినా ఉపాధ్యాయులనూ, విద్యార్థులనూ, విద్యాసంస్థలనూ తనిఖీ చేసే స్కూళ్ళ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ ఎన్నో ప్రాంతాలు సందర్శించిన వ్యక్తి. తూర్పుగోదావరిజిల్లా దంగేరులో జన్మించారు. ఆయన కథల్లో ఎక్కువగా గోదావరిజిల్లాలోగల ఆనాటి పోకడలు కళ్ళకు కట్టినట్టు అవుపిస్తాయి. మల్లాది రామకృష్ణశాస్త్రిగారు తన 'కృష్ణాతీరం' కథల సంపుటిలో కృష్ణాజిల్లా పోకడలు చూపితే ఈయన గోదావరి జిల్లా పోకడలు చూపారు అని చెప్పవచ్చును.

వీరి రచనల్లో వటీరావు కథలు చక్కనివి. బాలల కోసం కోరదగ్గ కథలు వ్రాసియున్నారు దీక్షితులుగారు. వాటిలో సూరి-సీతి-వెంకి అనే కథలు మొదలైనవి పేర్కొనదగ్గవి. వ్యక్తిత్వం గురించి చెప్పాలంటే దీక్షితులుగారు అజాతశత్రువని ఆనాటి సాహిత్యకర్తలాయనను గురించి చెప్పేవారు. వారి భాష, భావాలు మనోహరంగా అలరారేవట.

అన్నిటికన్నా ముందు చెప్పాల్సిందేమిటంటే ఆయనకు పూర్వాచారాభిలాష అధికం. కాని ఆయన రచనలవల్ల ఆ భావాలవిలా కావని బోధపడుతుంది. అంటే యిక్కడ మనం గ్రహించాల్సిన

...ఆయన తెలివిడి పాము చేసే ...తాయని. మన సంప్రదాయంలో స్మృతి, పారసత్యం తప్పక పరిరక్షించ... అవసరం వుంటుందని వారి ...కోవచ్చును. ఒకరకంగా చెప్పా... ...పాటి వెంకటచలంగారి కీయన ... ...కోవచ్చును. ఎందు... ...న్న అరుణాచలం చేర్పిం... ...లుగారే అంటే ఈనాటి ... ...వ్యసించలేకపోవచ్చును, నిజ... ...చలం రమణమహర్షి అంద... ...దీక్షితులుగారే కారకులు.

...క్కిరాజు రమాపతిరావుగారి అం...గా ప్రకారం చింతా దీక్షితులు గుర...స అప్పారావుగారి తర్వాత తెలుగులో ...దగ్గ రెండో కథకుడు. వీరి ...లు చదువుతుంటే ఎంతో హాయిగా ...హాస్యంతో పాటు ఆనాటి గ్రామీ... నిరాడంబరమైన జీవనవిధానమూ, ...కనిపిస్తాయి. పేదలు తాలూకు కష్టాలు, ...ఉన్నవారూ సహించలేక దయార్ద్ర...తో వారిపట్ల పక్షపాత వైఖ...రి చలించిపోతూ ఆ సంఘటనలనితాన్ని, ...టుపాట్లను ఎత్తి చూపి కళ్ళకుకట్టినట్లు ...ంచగల కథాశిల్పి చింతా దీక్షితుల ...రు అనడం అతిశయోక్తి కాదేమో.

'గాలిపాటు' అనే కథ దీక్షితులుగారి ...ల్లో అన్నివిధాలా అందమైన కథ. ...న్ని చదువుతున్నప్పుడు దీక్షితులుగారి ...ఢ్యం, దేశ్యం దేశీయవాతావరణంపట్ల ...నానుభవ, సహజత్వం లాంటి కథా...ల్పనకు కావలసిన అంశాలు కనిపిస్తూ ...గరువడి భావతంత్రులు స్పందిస్తాయి. మనసు పులకరిస్తుంది. భావం, భాషం, శిల్పం, ఎత్తుగడ ముగింపు అన్నీ ఈ కథ ప్రక్రియలో కనిపిస్తాయి. నిర్వహణ చాలా మెచ్చుటగా ఆధునికంగా ఉంటుంది. అదీ కాకుండా ఈ కథ పేరు 'గాలిపాటు' అంటే పేరులోకూడా నవ్యత కొట్టొచ్చినట్లు కనబడుతుంది.

ముఖ్యంగా దీక్షితులుగారి కథలను 'ప్రతిభ' పత్రికలో సమీక్షిస్తూ చింతా దీక్షితులుగారు ఎవరూ ఊహ్యకందానే 'కథకచక్రవర్తి' అనే బిరుదు సంపాదించుకున్నారు. అంతేకాదు వారికి కథారచనలో వున్న ప్రతిభ వ్యక్తమౌతోంది. రసవంతమైన చిన్న కథలు వ్రాసిన వారిలో దీక్షితులుగారు అగ్రగణ్యులు అని ప్రారంభించారు శ్రీ నరసింహశాస్త్రిగారు. ఇక్కడ శాస్త్రి వ్యంగ్యం చోటుచేసుకున్నా తేలమాడటం కనిపించినా మేలిమిమాట చెప్పారు శ్రీ వారు అని మనం సరిపెట్టుకోవచ్చును. దీనినిబట్టి మనం గ్రహించాల్సిందల్లా ఒక్కటే! అదేమిటంటే సభలూ, సన్మానాలూ, బిరుదుప్రదాన మహోత్సవాలూ జరగకుండానే తెలుగుపాఠకలోకం దీక్షితుల నాదిథంగా పిలుచుకుని గౌరవించి వుంటుందని శ్రీ ఇరికింతాశాస్త్రిగారి అంతర్యం కావచ్చును.

గుడిపాటి వెంకటచలంగారు లాటు శ్రీశ్రీ మహాప్రస్థానానికీ, చింతా దీక్షితులుగారి కథాసంపుటానికీ ముందుమాట అతి వినయంతో వ్రాసినట్లు చెప్పొచ్చు. ఎందుచేతనంటే అతి త్వరితగతిని దీక్షితులుగారిలో వచ్చిన కథారచనశిల్ప పరిణతి అత్యంతాశ్చర్యజనకమూ, ఆనంద దాయకమూ కావడము మూలాన అని చెప్పొచ్చు అందుకే ఆయనను అద్భుతంగా, అప్రయత్నంగా ఆనాటి సాహితీప్రియులు కూడా కథకచక్రవర్తి అని సంభావించుకుని వుంటారనుకుంటున్నాను. ఏదియేమైనా దీక్షితులుగారి కథల్లో ఏదో అతీంద్రియశక్తి చోటుచేసుకుందని నిరామాటంగా చెప్పొచ్చు. అది ఫలానా అంటూ వెంటనే చెప్పలేకపోవచ్చును. మక్కీకి మక్కీ విరగ్గొడితే ఎన్నో ఉన్నత ప్రమాణాలు ప్రతి కథలోనూ దృగ్గోచరాలు అవుతాయి.

ఉపసంహారం చేస్తూ చెప్పాల్సినది దీక్షితులుగారి రచనల్లో అవసరమైన చోట్లనల్లా పట్టుచీరకు జరీఅంచులా హాస్యం దోబూచులాడుతుంది. అతి ఏవిషయంలోనూ మంచివిశాకసే సూక్తి ఆయన కథల్లో అంతర్లీనంగా గోచరిస్తూ వుంటుంది. మొదుమిక్కిలి చెప్పాలంటే కృష్ణశాస్త్రి పదసౌకుమార్యం, చలం భావతీవ్రత, భమిడిపాటి కామేశ్వరరావుగారి పరిహాసధోరణి దీక్షితులుగారి దగ్గరే చేర్చుకొని వాళ్ళు గొప్పవాళ్ళు కాగలిగారని అనవలెంగాని, దీక్షితులుగారి రచనల్లో అక్కడక్కడా ఆ స్థాయి అంవోకగా కనిపిస్తుందని చెప్పొచ్చు. ఆ యా గుణాలు ప్రత్యేకించి వాళ్ళ రచనల్లో గొప్ప ప్రతిభగల స్థాయిలో చేరుకున్నాయి దీక్షితులుగారిలో మాత్రం కలిసివున్నాయని చెప్పవచ్చుండాం



అమరేంద్రాదులఁ గొల్చు భంగి నరుఁడా
యజ్ఞాత్ము సేవింపగా
విమలజ్ఞాన విరక్తి ముక్తులొదవున్
వేయేల భూనాథ త
త్కమలాధీశ కథాసుధా రసనదీ
కల్లోలమాలా పరి
భ్రమమెవ్వారికి నైనఁ గర్ణయుగళీ
పర్వంబు గాకుండునే !



సమాలోచన 3,4,5,6,7,8,9,10 వార్షిక సంపుటముల వెల వరుసగా 20, 20,12,15,15,15,15,20 రు. లు ఎం. ఓ. చేసినవారికి ఖర్చులు మేమే భరించి రిజిష్టర్డు పోస్టులో పంపగలము. వి. పి. పద్ధతి లేదు.

— సంపాదకుడు.

అడ్రసు :—
సంపాదకుడు : విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి
[illegible]
6-4-24, ఇన్నీసుపేట (త్యాగరాజనగర్),
రాజమండ్రి-1.

Editor, Printer and Publisher B. Sitharama Sastry, Printed at B. V. & Co., Press, Innispeta, Tyagaraja Nagar, Rajahmundry-1.